సూక్తులు

# B.N.భాషితాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org
Mobile App: Free Gurukul
email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul
Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# బి. యన్. భాషితాలు

వాస్తుశిల్పి

డా॥ బి. యన్. రెడ్డి, M.S. (U.S.A.)

సుకృత పబ్లికేషన్స్

395, రోడ్ నెం. 5, బంజారా హిల్స్, హైదరాబాదు – 500 034.

# బి. యన్. భాషితాలు

రచయిత : వాస్తుశిల్పి డా॥ బి. యన్. రెడ్డి


Revised Edition - June, 2002

చిత్రకారుడు: పవన్

వెల: Rs. 45/-


# మేధావితో

ఒక మేధావితో ఓ గంట కాలక్షేపం
వంద పుస్తకాలు చదివిన దానితో సమానం
ఒక సత్పురుషుడితో ఓ గంట కాలక్షేపం
వంద పుణ్యక్షేత్రాల సందర్శనంతో సమానం




## ఆత్మ విశ్వాసం

కుంభ వర్షం కురిసినా
బోర్లించిన కుండలో నీరు
నిలవనట్లే
ఆత్మ విశ్వాసం లేని వాడు
విశ్వమంతా తిరిగినా పీసమెత్తు
సాధించలేడు



# మనసు - అద్దం

నీ మనసు ఒక అద్దంలాంటిది
నీ అంతరాత్మ ఒక జ్యోతిలాంటిది
ఆ అద్దంలో చూసి నీ తప్పులు
దిద్దుకో
ఆ జ్యోతి వెలుగులో నీ మార్గం
తెలుసుకో




## చితి - చింత


అయిన దానికి కాని దానికి
అదే పనిగా చింతించవలదు మిత్రమా
చితి - చనిపోయిన మనిషిని కాల్చి వేస్తే
చింత - బ్రతికున్న మనిషినే కాల్చి వేస్తుంది



# రెడీ క్యాష్!

రేపు అనేది ఒక ప్రామిసరీ నోటు
నిన్న అనేది ఒక చెల్లని చెక్కు
నేడు అనేదే నీ జేబులోని రెడీ క్యాష్
సద్వినియోగం చేస్తే లభిస్తుంది శభాష్!






# ఓ మనిషీ!

ఓ మనిషీ! పృథివి గర్వించదగిన
అవతారానివి నీవు
తెలివితేటలు, శక్తియుక్తులు పుణికి
పుచ్చు కొని పుట్టావు
కొండలను పిండికొట్టగలవు - నదీజలాల
దారులు మళ్ళించగలవు
స్వయంకృషితో నీ జన్మభూమిని స్వర్గ -
సీమగ మలచుకోలేవా?


# దీపం మాట్లాడదు

దీపం మాట్లాడదు వెలుగునిస్తుంది
లైట్‌హౌస్ కేకపెట్టదు దారి చూపిస్తుంది
మనసున్న మనిషి ప్రగల్భాలు పలుకడు
పున్నమి వెన్నెలలా ప్రేమానురాగాలు
పంచుతాడు



# మంచీ చెడు

మంచీ చెడుల కలయికయే మనిషి జీవితం
మంచిని తీసుకో చెడును వదులుకో
అరటి తొక్కను తీసి లోపలి పండు తిన్నట్లు
వడ్లమీది పొట్టు తీసి బియ్యం వండుకున్నట్లు



# కొవ్వొత్తి

సమాజంలోని మాలిన్యాన్ని
నిర్మూలించడానికి
నీకున్న సామర్థ్యం చాలదని
నిరాశచెందకు
కొవ్వొత్తి ఒకటి చాలు కొండంత
చీకటిని పారద్రోలి
కొంత వెలుగును ప్రసాదించడానికి !




# మనిషి-మనుగడ

కాస్త స్వార్థమే లేకపోతే
మనిషికి మనుగడే లేదు
స్వార్థమే జీవిత పరమార్థమైతే
మనిషి లేడు - మనుగడ లేదు!




# గమ్యం చేరుకో

ఎండకు కండువా కప్పుకో
వర్షంవస్తే ఛత్రం విప్పుకో
దుష్టుడు కనిపిస్తే ప్రక్కకు తప్పుకో
చివరకు నీ గమ్యం చేరుకో




## ఖాళీ విస్తరి

పొగిడేవాడిని జాగ్రత్తగా కనిపెట్టు
అరనిమిషంలో అందలం ఎక్కిస్తాడు
అరచేతిలో వైకుంఠం జూపిస్తాడు
ఖాళీ విస్తరి మాత్రమే వడ్డిస్తాడు



# కళ్ళెం

అందమైన ఆకర్షణ లెన్నో వున్న యీ ప్రపంచంలో
మనకు నియమావళి అనే ఓ కళ్ళెం వుంటేనే
మన జీవితం సరైన దారిలో నడుస్తుంది
కళ్ళకు గంతలు కట్టిన గుర్రంలా




# వాత - కోత

క్షేత్ర మెరిగి విత్తనం వేయాలి
పాత్రనెరిగి దానం చేయాలి
జీతమెరిగి కోత బెట్టాలి
మనిషి నెరిగి వాతపెట్టాలి




# పరిస్థితులు


పరిస్థితులు అనుకూలిస్తే పనులు అవుతాయని
ఎదురు చూస్తే యీ జన్మ సరిపోదు
చుట్టూ వున్న పరిస్థితులను అనుకూలించేలా
మలుచుకోగలిగితేనే నీ గొప్పతనం



# అహం

అధికారం, ఐశ్వర్యం అన్నీ వున్నవాడు
ఏం చేసినా చెల్లుతుందనే అహంతో
గుఱ్ఱం బదులు గాడిదనెక్కితే
నడి వీధిలో నడ్డి విరిగేలా పడ్డాడట






# దానంకాదు

హృదయ పూర్వకంగా చేయని దానం
అధికార దర్పంతో చేసిన దానం
పేరు ప్రతిష్టలు ఆశించి చేసే దానం
దానం కాదు - లంచంతో సమానం


# మేలు

నీవు పెట్టిన అన్నం
మూడు గంటల్లో జీర్ణమైపోతుంది
నీవు చేసిన మేలు మాత్రం
మూడు తరాల వరకు నిలుస్తుంది




## మేధస్సు

కవితకందని వస్తువు లేదు
గాయకుని కందని రాగం లేదు
మనసుకందని భావం లేదు
మేధస్సుకందనిదేదీ లేదు



# అర్థం కాలేదట

చెప్పుల్లేవని ఏడ్చేవాడికి
కాళ్ళులేని వాడు కనిపించేవరకు
అర్థంకాలేదట తానెంతటి
అదృష్టవంతుడో !



## తేడా ఏముంది?

మనిషికి మంచీ చెడూ అనే ఆలోచన లేకపోతే
నీతి నియమం పాటించాలనే వివేకం లేకపోతే
కనిపించినదంతా కావాలనే ఆశ చావకపోతే
మనిషికీ - గొడ్డుకు తేడా ఏముంది?




## మహా తేలిక

చెప్పడం తేలిక – చేయడం కష్టం
తప్పుల్లేకుండా చేయడం మహా కష్టం
ఏమీ చేయనివాడు ఏదో ఒకటి చేసేవాణ్ణి
విమర్శించడం మహా తేలిక




# దీపం

మట్టిలో కలిసిపోయే ముందు
మంచి పనులు కొన్ని చేయండి
ఒక ఇంటిలో దీపం పెట్టండి
ఒక అభాగ్యుడి జీవితంలో ఆహ్లాదం
నింపండి!



## దాత?

వేయి మందిలో ఓ వీరుడు పుట్టవచ్చు
పది వేల పామరులకు ఓ పండితుడు పుట్టవచ్చు
పది లక్షల మందిని పట్టి పట్టి వెదికినా
ఓ దాత దొర్కడం చాల కష్టం




# మహా మనీషి

తనకోసం బ్రతికేవాడు స్వార్థపూరిత మనిషి
భార్యా పిల్లల కొరకు బ్రతికేవాడు సాదాసీదా మనిషి
పది మంది శ్రేయస్సు కోరేవాడు మంచిమనిషి
సర్వజనుల శ్రేయస్సు కోరేవాడు మహా మనీషి



# గతం

గతమంతా నాస్తికాదు
అది నీ అనుభవాల ఆస్తి
వర్తమానం ఒక వరం
భవిష్యత్ ఓ కల-వరం



## మృత్యు భయం

అసత్యం నుండి సత్యమార్గంలో పయనించు
చీకటి నుండి వెలుగులోకి వెళ్ళు
మృత్యుభయం విడిచి ముందుకునడు
అప్పుడు నీకు అపజయమనేది వుండదు




# ముసలితనం

పనిలో నిమగ్నమై పట్టుదలతో
పనులు చేసేవారికి
ఆరోగ్యం చెడిపోదు
ముసలితనం రాదు



# ఆలోచించు

లోకం నన్ను గుర్తించలేదని
వూరికే బాధపడేకన్నా
లోకాన్ని నేను అర్థం చేసుకున్నానా
అని ఆలోచించడం మిన్న !




## లొంగుతారు

దుష్టులు భయానికి లొంగుతారు
శిష్టులు ప్రియానికి లొంగుతారు
లోభులు డబ్బుకు లొంగుతారు
ప్రశంసలకు అందరూ లొంగుతారు




## చిరునవ్వు

సిరులు వెదజల్లు ఒక చిరునవ్వు
తేనెలొలుకు ఒక చిన్న పలుకు
మురిపించు నెంత ముభావినైనా
కరిగించునెంత కఠినాత్ముసైనా !



# కాకి - కోయిల

కాకీ పక్షే - కోయిలా పక్షే
నోరువిప్పితే తెలుస్తుంది ఏది ఏదో!
రాముడూ మనిషే - రంగడూ మనిషే
మాట్లాడితే తెలుస్తుంది ఎవరేమిటో!



# లేదు

విద్యాలాయాల్లో విద్య
నేర్చుకోవాలని లేదు
కార్యాలయాల్లో పని
చేయాలని లేదు
సంసార జీవితంలో సఖ్యత
కోరుకోడం లేదు
అన్నీ తెలుసుననే అహంభావంతో
ఏదీ నేర్చుకోడం లేదు




# మైకం

భయభక్తుల్లేకుండా త్రాగి
జజారులో నాట్యంచేసే బ్రదర్
కారునడిపే మరో సోదరుడు నీలాగే
త్రాగిన మైకంలో వుంటే
నీ ఎముకలు పిండి కాగలవు
నీ భార్యా పిల్లల బ్రతుకులు
బండలు కాగలవు




# మనస్తత్వం

మనిషి మనస్తత్వం మహా
విచిత్రమైనది
కార్యం సాధిస్తే తన కార్యదీక్షే కారణ
మంటాడు
అందులో అపజయం కలిగితే
మాత్రం
ఆ దయామయుడి దయ
లేదంటాడు




## శిక్ష

తప్పొకరు చేస్తున్నారు - శిక్ష మరొకరు
అనుభవిస్తున్నారు
యీ ప్రపంచ రీతి అర్థం కాదు
తప్పు చేసిన వాడు తప్పించు కుంటున్నాడు
అమాయకుడేమో బలి అయిపోతున్నాడు !




## ఆత్మశక్తి

భూమికన్నా ఓర్పుగలది తల్లి
ఆకాశం కన్నా ఉన్నతుడు తండ్రి
తండ్రి కన్నా ఉన్నతుడు గురువు
అన్నిటికన్నా గొప్పది ఆత్మశక్తి



## ఒకటి - రెండు

ఒక చెంప మీద కొట్టినపుడు
మరో చెంప చూపమన్నారు పెద్దలు
ఆ సూత్రం పనిచేయనపుడు
కొట్టినవాడి
రెండు చెంపలు వాయగొట్టడమే
న్యాయం !




# విధ్యుక్తధర్మం

నీ విధ్యుక్తధర్మాన్ని నిర్యక్ష్యం చేస్తే
నీ పనివారే నిన్ను లెక్కబెట్టరు
నీ బంధుమిత్రులే నిన్ను ఖాతరుచేయరు
నీ భార్యా బిడ్డలే చిన్నచూపు చూస్తారు!



## ప్రగల్భాలు

నేను వీరుణ్ణి శూరుణ్ణి అని
విర్రవీగకు
కరెంటులేని రాత్రి నాల్గు దోమలు
చాలు
తెల్లవారే సరికి నీ భరతంపట్టి
నీ అవతారాన్నే మార్చివేయడానికి !



# ఆరోగ్యమే మహాభాగ్యం

సగం కడుపుకు తినాలి
కంటి నిండా నిద్రపోవాలి
రెట్టింపు నీరు త్రాగాలి
నాలుగు రెట్లు నవ్వాలి



## ఖాళీ

కడుపుబ్బునటుల లడ్డూలు తిని
కడుపు నొప్పితో బాధపడుతున్న
భోజన ప్రియుడికి
డాక్టరుగారొక మందు గోలివ్వగా
గోలిపట్టే ఖాళీవుంటే మరో లడ్డు
పట్టించే వాణ్ని అన్నాడట!




# ఇక సుఖమెక్కడిది?

డబ్బుంటే పవర్ కావాలి
పవర్ కావాలంటే పాలిటిక్స్‌లో
చేరాలి
డబ్బుండి పవర్ లేకపోతే అన్నం
రుచించదు
పవరుండి డబ్బు రాకపోతే
నిద్రపట్టదు




# బ్రతుకంతా భయం

బీదవాడి గుడిసె గాలివానకు
ఎగిరి పోతుందేమోననే భయం
ధనవంతుడి భవనం ఇన్‌కంటాక్సు
బాకీలకింద పోతుందేమోననే భయం



# పాపమాతడు

సమాజంలో మంచి మార్పు
తేవాలని
పాపమాతడు ఎంత
ప్రయత్నిస్తున్నాడో
కానీ చుట్టూవున్న కోతులు కొండ
ముచ్చులు
అతని చిలుక పలుకులు
వింటాయా !




## పాపం!

జీవించినంతకాలం నాపై
రాళ్ళు వేసిన యీ ప్రపంచం
కళ్ళ కద్దుకుంటున్నది నా మృతదేహాన్ని
నెత్తిన పెట్టుకొని మోస్తున్నది నా శవాన్ని!




# గోచీలేని

వచ్చేటప్పుడు గోచీ లేకుండా వచ్చి
పోయేటపుడు అడ్రసు లేకుండా
పోయే మనిషి
మధ్యకాలంలో ఎంత హంగామా
చేస్తున్నాడు
ఎంతమందికి ఎన్ని సమస్యలు సృష్టి
స్తున్నాడు!




# చెప్పొద్దు

భార్యకు కొన్ని విషయాలు చెప్పాలి
పిల్లలకు కొన్ని విషయాలు చెప్పాలి
స్నేహితులకు మరికొన్ని చెప్పాలి
అందరికీ అన్నీ చెప్పొద్దు



# అద్దాల మేడలు

అద్దాల మేడలు - రంగు రంగుల గోడలు
దేశాభివృద్ధికి కావు గీటు రాళ్ళు
మనిషిలో నైతిక విలువలు, సమాజంలో
సుఖశాంతులే
అసలు సిసలైన గీటు రాళ్ళు



# పరుగు పందెంలో



జీవితమనే పరుగు పందెంలో
బోల్తాపడేలా పరుగెత్తకు
ఎంత దూరం పరిగెత్తినా
చివరి పరుగు సమాధివరకే !

## ఎవరు మొద్దు

నీవొక మొద్దు సన్నాసివి
నీకు చస్తే చదువురాదని
నిరుత్సాహపరిచే అధ్యాపకుడు
ఎంత బుద్ధిమంతుడో చెప్పండి



# పునాది

ప్రభుత్వ యంత్రాంగంలో
పని చేసే ప్రతి సోదరుడు
చెట్టుకు వేరులాంటి వాడు
ఇంటికి పునాది లాంటి వాడు




# నూట ఒక్క దెబ్బ

బండ రాయిని పగలగొట్టేవాణ్ణి చూడండి
ఎంత నిబ్బరంతో ఎన్ని దెబ్బలు
కొడ్తున్నాడు
నూరు దెబ్బలకు పగలని రాయినీ
నూట ఒక్క దెబ్బకు పగులగొట్టి
చూపిస్తాడు



# శక్తి

కండలు కరిగేలా కష్టించు
కొండలను పిండి కొట్టే శక్తి సంపాదించు
కాలం ఎదురు తిరిగినా
కండలను కొండలుగా పెంచి నీ కార్యం
సాధించు




# ధ్యేయం

తలచిన పని తలచినట్టుగా కాలేదని
తలపట్టుకొని కూర్చుంటే
అవుతుందా?
తల తాకట్టు పెట్టో తలనీలాలిచ్చో
సాధించాలి నీ ధ్యేయం



## ఒకడుచాలు

కష్టాలెన్ని వచ్చినా
నష్టాలెన్నో భరించినా
కన్నీళ్ళు తుడ్చే అప్పుడు
కనీసం ఒకడుంటే చాలు




# నీదైన ఒక దారి

పదిమంది నడచిన రహదారిలో
నడిస్తే నీ ప్రత్యేకతేమున్నది
నీదైన ఒక దారిలో నడిచి
నీ దారిని రహదారిగా మార్చు




## కావలసింది

ప్రజలకు కావల్సింది
నీ తెలివితేటలు కాదు
నీ సిరిసపందలు కావు
నీలోని మంచితనం




# పని

ఆడుతూ ప్రారంభించిన పని
పాడుతూ పూర్తిచేశాడు
అన్నిటికీ అనుమానపడే పక్షి
ఏమీ సాధించలేక పోయాడు



## ప్రతికూలత

పనిలో ప్రతికూలత వచ్చిందని
ఆ పనికి తిలోదకాలిస్తే ఎలా?
గాలి ప్రతికూలంగా వున్నపుడే కదా
గాలిపటం ఎగిరేది అలా అలా !



## ఆశాకిరణం

ఏ దిశకు అంధకారం ఆవరిస్తుందో
ఆ దిశనుండే ఆశాకిరణం
ఉదయిస్తున్నది
ఎక్కడ తారలు అస్తమిస్తున్నవో
అక్కడి నుండే సూర్యుడుదయిస్తున్నాడు.




# నేర్పు - ఓర్పు

తీర్పు చెప్పేవాడికి
నేర్పు అవసరం
పాఠం చెప్పేవాడికి
ఓర్పు అవసరం




## అలసట

శారీరక బడలిక వల్ల రాదు జబ్బు
మానసిక రుగ్మతవల్ల వస్తుంది
ఎన్ని మైళ్ళు నడిచినా ఎన్ని గంటలు
పని చేసినా
అనుకున్న పని అయితే
అలసటెక్కడిది?



## తృప్తి

లక్షలు సంపాదించే లక్షాధికారీ
జీవితంలో ఏదో కొరవడిందని
బాధపడుతున్నావా
నీవు కోరుకునే తృప్తి కిళ్ళీకొట్టు వాడి
కళ్లలో కనిపిస్తుంది చూడు!



# ఇద్దరు ఖైదీలు

జైలు జీవితమనుభవిస్తున్న ఇద్దరు ఖైదీలలో
ఒకడు కటకటాల వెనుక కఠిన బాధలు
తలుచుకొని కన్నీరు కారుస్తుంటే
మరొకడు అనంతాకాశంలోని తారలను
చూసి ఆనందించాడట!



## అసూయపడకు

ఎదుటివాడి బాగుచూసి
అసూయపడకు
నీకూ అవకాశమొస్తుంది
నిరాశపడకు




# ఆత్మ ధైర్యం

కష్టాల కడలిలో కన్నీళ్ళు త్రాగడం
నేర్చుకో
నిరాశా నిస్పృహల నివారణకు
ఆత్మధైర్యం పెంచుకో
యీ ప్రపంచంలో నీవనుకున్నది
సాధించాలనుకుంటే
ప్రాణభీతిని విడిచి పరిస్థితులతో
పోరాడటం నేర్చుకో




## తూచి చూడు

నీ జీవితాన్ని తూచి చూడు
నీవు పనిచేసే త్రాసులో
ఎంతకాలం పని చేశావనేది కాదు
ఎంత సాధించావనేది ముఖ్యం !




# తెలుసుకో

నీవు నాటిన కొమ్మ వటవృక్షంగా మారి
వందమందికి నీడనిస్తుంది
నీవు నిర్మించిన ఆకాశహర్మ్యం వంద
కుటుంబాలకు ఆశ్రయమిస్తుంది
నీవు నాటిన విషబీజం సమాజంలో
విచ్చుపెట్టి
వందలమంది ప్రాణాలు తీస్తుంది




# లక్ష్యం

లక్షణంగా పెద్ద చదువులు
చదువుకోవాలన్నా
సలక్షణమైన ఉద్యోగం కావాలన్నా
లక్షలకు లక్షలు సంపాదించాలన్నా
ఆత్మవిశ్వాసం కావాలన్నా!




# వివేకం

చెప్పేవాడు చాదస్తం చెపుతుంటే
వ్రాసేవాడు వాస్తవాలు వ్రాయకపోతే
వివేకమున్నవాడెవడూ వినడు
ఇంగిత జ్ఞానమున్నవాడెవడూ చదవడు!




# గుండె జబ్బు

వచ్చిన కష్టం పోదని భయపడితే
బండలాంటి వాడిక్కూడా గుండె జబ్బొస్తుంది
వచ్చిన సమస్యకు పరిష్కారం దొరికితే
ఎంత పెద్ద జబ్బయినా పారిపోతుంది!



# గొప్పతనం

గొప్పలు చెప్పుకోడంలో లేదు
ప్రగల్భాలు పలకడంలో లేదు
చేసేపని ఏదైనా శ్రద్ధగా
చేయటంలో వుంది నీ గొప్పతనం




# వృత్తి

చేయగలిగిన వృత్తి చేపట్టు
ఆ వృత్తి ఏదైనా ఫర్వాలేదు
చేసే పనిలో సామర్థ్యం చూపించి
నీ వృత్తికి పదిమందిలో మెప్పు తెచ్చుకో



# ఒక్కొక్క - మెట్టు

వందమైళ్ళ ప్రయాణమైనా
ఒక్క అడుగుతో ప్రారంభించినట్లే
జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ
నూరు మెట్లెక్కి నీ ఆశాసౌధం చేరుకో



# వడ్డించని విస్తరి

జీవితంలో సదా ఆనందం పండాలని
ఆశించే మనిషీ!
అది లభించలేదని నిరుత్సాహంతో
కృంగి పోయే బదులు
మానవజన్మ వడ్డించిన విస్తరి కాదని
తెలుసుకుంటే బాగుపడతావు ఓ మనిషీ!




# ద్వేషించడం

అభిమానం చూపడం తప్పుకాదు
దురభిమానం పనికిరాదు
ప్రేమించడం తప్పుకాదు
ద్వేషించడం పనికిరాదు



# సంస్కృతం

సంస్కారం తెలుపునది సంస్కృతి
సంస్కృతి నేర్పునది సంస్కృతం
అందుకే సంస్కృతం నేర్చుకో
సంస్కారవంతుడవు కా!



# దరిద్రనారాయణీయం

ఇహపరాల గురించిన చర్చలతో
ఇందుగల డందుగలడనే దండకంతో
దరిద్రనారాయణుల కడుపులు
ఎలా నింపగలము?



## ఇదా పుణ్యం

ఆకలితో నకనకలాడిపోతున్నాను
ఇంత అన్నం పెట్టు తల్లీ అని ఆర్థిస్తే
రేపురా బాబూ పరమాన్నం పెడ్తాను
అన్నదట ఓ పుణ్యాత్మురాలు !



# కార్యోన్ముఖుడు

కష్టం చేయకుండా క్రమశిక్షణ లేకుండా
ప్రపంచంలో ఏది సాధించాలన్నా కష్టమే
ధనలక్ష్మి కావాలన్నా, జయలక్ష్మి కావాలన్నా
కార్యోన్ముఖుడవై కర్తవ్య పాలన  చేయాలన్నా




## ఇదీ లోకం

పది ఇస్తే పరమ మిత్రుడు
వంద ఇస్తే పరమ పూజ్యుడు
వేయి అడిగినపుడు ఇవ్వలేకపోతే
ఆ పరమ పూజ్యుడే పరమ -
దుర్మార్గుడు




# అద్భుతమైన గుణం

మనిషి మనస్సు మహావిచిత్రమైనది
అన్నీ అనుభవించి తీరాలంటుంది
కానీ
దీనికో అద్భుతమైన గుణమున్నది
ఏది అలవాటుచేస్తే అదే
కావాలంటుంది



# అన్నీ పోగొట్టుకుంటాం

హంగామా చేస్తే పని
అవుతుందనుకుంటాం
బెదిరిస్తే ఎదుటివాడు
పారిపోతాడనుకుంటాం
కోర్టుకెక్కితే న్యాయం
జరుగుతుందనుకుంటాం
చివరకు అప్పులపాలై అన్నీ
పోగొట్టుకుంటాం




## ఉత్త హంగామా

ఒక దినం పెళ్ళికొరకు
సంవత్సరం పొడుగునా హడావిడి
చేసినట్లే
జీవితమంతా నానా హంగమా
చేస్తున్నాం
ఒక దినం ప్రాణం వదలిపోవడానికి !



# నవ్వుతుంది

లోభిని చూసి డబ్బు నవ్వుతుంది
భోగిని చూసి ఇంద్రియములు నవ్వుచున్నవి
క్షణికమ్మైన శరీరమును చూసుకొని మురిసే
మూర్ఖున్ని చూసి మృత్యువు నవ్వుచున్నది



# కల్తీ

బియ్యంలో కల్తీ నెయ్యిలో కల్తీ
ఉప్పులో కల్తీ పప్పులో కల్తీ
ప్రాణదానం చేసే మందులో కల్తీ
అసలు వీళ్ళ బ్రతుకులే కల్తీ




# కల్తీలేని స్వార్థం

కల్తీ-కల్తీ
ఎటు చూసినా కల్తీయే
కల్తీలేని-నికార సైనదొక్కటే
స్వార్థం - స్వార్థం




# మత్తుదిగుతుంది

నేను - నా ఇల్లు
నా ఆస్తి - నా పిల్లలు
అనే మత్తు అంతా ఒక్కసారే దిగిపోతుంది
ఆ మృత్యుదేవత పిలుపు రాగానే!




# బాగుపడేదెలా?

ఇంటి ఇల్లాలుకు ఆభరణాలపై మోజు
యజమానికి క్లబ్బులో పేకాట మోజు
పిల్లకు సినిమాలు, టీవీలపై మోజు
ఈ మోజులతో ఆ సంసారం
బాగుపడేదేరోజు?



# మూర్ఖుడు

నదిలో కొట్టుకుపోతున్న వాడొకడు
తదేక దీక్షతో దేవున్ని ప్రార్థిస్తూ
ఆ ప్రక్కనే వెళ్ళే పడవను పట్టించుకోక
ప్రాణాలు పోగొట్టుకున్నాడు
స్వర్గాని కెళ్ళాక 'నిన్ను నమ్ముకుంటే
నన్ను నట్టేట ముంచావేమి స్వామీ'
అని అడిగితే
పంపించిన పడవను కాదని కళ్ళు
మూసుకుని జపం చేసుకునేంత
మూర్ఖుడవనుకోలేదు భక్తా
అన్నాడట ఆ దేవుడు.




# తండ్రి - కొడుకు

చిన్న పిల్లాడిని వూరికే కొట్టొద్దురా
అన్నాడట తండ్రి తన కొడుకుతో
నా బిడ్డను హద్దులో పెట్టుకునే హక్కు నాకు
లేదా అన్నాడట కొడుకు తండ్రితో
నా కొడుకును హద్దులో పెట్టే హక్కు నాకు
లేకుండా పోయిందన్నాడట ఆ తండ్రి
ఆ వేదనతో




# మనోవ్యధ

ఎన్నిరోజుల నుంచి త్రాగుతున్నాను
ఎన్ని సీసాలు ఖాళీ చేశాను
నా పిచ్చి కానీ
త్రాగితే పోయేదా ఈ మనోవ్యధ?



# దూషిస్తున్నావు?

ఎందుకు బాబూ నన్ను
అంతగా దూషిస్తున్నావు
నాకు తెలిసి నీకెప్పుడూ
సాయం చేసినట్టు లేదే!




## త్రాగనని ఒట్టు

నేనిక త్రాగనని ఒట్టు పెట్టుకుని
త్రాగే గ్లాసు పగులగొట్టాను కానీ
పగిలిన ఆ గ్లాసు ముక్కలు పక్కున నవ్వినవి
నా చేతిలో మరో నిండు గ్లాసును చూసి




## చావడం సులభమా ?

జీవితంలో కష్టాలు భరించలేక
చావును కోరుకున్నాను
మృత్యువొచ్చి ముంగిట నిలిస్తేకానీ
అర్థం కాలేధు చావడమెంత
కష్టమో !




## జాగ్రత్త

నడిరోడ్డులో నడిచే స్వేచ్ఛాజీవీ
నీ వెనుక వచ్చే స్కూటరువాడు
నీలాగే స్వేచ్ఛను కోరుకుంటే
నీ నడ్డి విరుగుతుంది భాయీ !




## గమనించన్నా




అష్ట ఐశ్వర్యములున్నా
అనంతమైన శక్తి సామర్థ్యములున్నా
అంతః కరణశుద్ధి లేకపోతే
శృంగభంగము తప్పదన్నా


# పెద్ద తరహా

ధన ధాన్యములు సంపాదించి
ధనాగారములు నింపు పెద్దలు
చేయరు దానధర్మములు
చేసెదరు పెద్ద పెద్ద వాగ్దానాలు




## పుణ్యాత్ములు

ప్రాణం పోతున్న జీవికి గంగా
జలమిచ్చి
పుణ్యం కట్టుకోవాలనుకుంటున్నారు
పాపం !
బ్రతికుండగా గ్రుక్కెడు
మంచినీళ్ళిచ్చిన
పాపాన పోలేదీ పుణ్యాత్ములు !



# ఏమి విచిత్రమో !

ఎక్కడెక్కడో పడుతున్న వర్షం
అదేమి చిత్రమో నా పెరట్లో
పడదు
ఎవరెవరినో వరిస్తున్న అదృష్ట దేవత
నా అదృష్టమేమో నన్ను వరించదు !



## చిత్రం

ఇరవై యేళ్ళ కుర్రాడొకడు
అరవైయేళ్ళ అరిందలా
మాట్లాడుతుంటే
అరవైయేళ్ళ ముసిలాడొకడు
పదేళ్ళ పసివాడిలా ప్రవర్తిస్తుంటాడు!




## డాబుసరి

ప్రపంచంలో అందరూ హాయిగా
బ్రతుకుతున్నారు కాని,
నీ వొక్కడివే సమస్యలతో
సతమతమౌతున్నావా?
పైకి డాబుసరిగా కనపడే కొందరు
బాబులకు
ఎన్ని సమస్యలో నీకు తెలిస్తే
నీ గుండే ఆగిపోతుంది



# దప్పిక తీరదు

ఆకలి  అవుతుందని అడ్డంగా తింటే
అనారోగ్యం చేసి ఆస్పత్రిపాలు
అవుతావు
బాగా దప్పిక అయితే కొన్ని మంచినీళ్ళు
త్రాగాలి కానీ
బావిలో దూకితే ప్రాణమే పోతుంది




## దానం

పది రూకలిచ్చి పదిసార్లు
చెప్పుకుంటారు
దానం చేసే విధానంలోని ప్రథమ సూత్రం
తెలియదు కాబోలు
కుడి చేయి చేసిన దానం ఎడమ చేతికి
తెలియకూడదని !



# అలా చేయకండి

అయినా వాడి కొరకు
కానివాడిని కష్టాలపాలు చేయకండి
ఒకడి బాగు కొరకు మరొకడి
భవిష్యత్తును బలి చేయకండి



# అల్ప సంతోషి

ఆడపిల్లల నల్లరి పెట్టే
అల్పసంతోషి !
ఆ అమ్మాయి సాహసిస్తే నీ చెంప
ఛెళ్ళుమంటుంది
పోలీసువాడు చూస్తే నీ వీపు
బ్రద్దలవుతుంది.



# అన్నం పెట్టే చేయి

అందరికీ అన్నం పెట్టేది ఆ
అదృశ్యశక్తే అయినా
మధ్య దళారీలు సగం జనాభాను
మలమల మాడ్చేస్తున్నారు
అన్నం పెట్టే పని కూడా యీ పాపిష్టి
మనుషుల చేతుల్లోనే వుంటే
మొత్తం జనాభాను మాడ్చి
చంపగల రేమో !



## మోసం

ఈ స్వార్థ భరిత ప్రపంచంలో
ఎవరికి ఎవరు అవుతారు?
ఎవరిని నమ్మి దగ్గరకు తీస్తామో
వారే మోసం చేస్తున్నారు




## తప్పా ?

ఒక్క భార్య వున్న మగధీరుడే
వందసార్లు పెళ్లాం గడ్డం
పట్టుకుంటుంటే
అష్టభార్యలున్న కృష్ణుడు
ఒకసారి సత్యభామ కాలు
పట్టుకుంటే తప్పా?



# వెళ్ళేరోజు

నీవు పుట్టిన గడ్డమీద ఓ
మంచిపని చేసి వెళ్ళిపో
నానాగడ్డి కరిచి సంపాదించినా అది
విడిచివెళ్ళే రోజు రాకతప్పదెలాగో !




## ఋణం

ఆ జన్మలో సహగమనం చేసిన
సహ ధర్మచారణి ఋణం
ఈ జన్మలో తీర్చుకుంటున్నాడు
కాబోలు
అగ్ని సాక్షిగా పెళ్ళాడిన సతిని
అగ్నికాహుతి చేసి !




# అన్యాయం !

ఎవడో అన్యాయం చేశాడని
ఏడిస్తే ఏం లాభం ?
చరాచర జగత్తును సృష్టించిన
మహానుభావుడే
నరరూప రాక్షసులను సృష్టించి
తమాషా చూస్తుంటే !



# ఘాటుపోటు

మనిషి ముందర ఓ తీయని మాట
మనిషి వెనుక ఓ ఘాటు పోటు
ఈ మాటలే ఈటెలై నీ భరతం
పడ్తే
పుట్టగతులుండవు భారత పుత్రా !



# ఇలాంటి గురువు

విద్యార్థులను హద్దులో పెట్టలేడు
అడిగిన ప్రశ్నకు సమాధానం
చెప్పలేడు
ఇలాంటి గురువు మరి ఎలాంటి
శిష్యులను తయారు చేయుగలడు?



## సాధించినది

ఆరు పదులు నిండిన అతను
పెద్దగా సాధించిన దేముంది?
ఒక్క అడుగు ముందుకు వేస్తే
రెండడుగులు వెనక్కి వేశాడు




## నోరు జాగ్రత్త

అయినచోట - కానిచోట
నోరు పారేసుకోవద్దు మిత్రమా !
నీ చుట్టూ నీవాళ్ళు తక్కువ
నీవంటే గిట్టనివాళ్ళే ఎక్కువ




# స్టయిలు

పిన్నవయసు లో చినిగిపోయిన
బట్టలు వేసుకొని
కొత్తపుస్తకాలు పట్టుకొని స్కూల్ కెళ్లే
వాళ్ళం సింపుల్‌గా
వయస్సు వచ్చిన తరువాత
కొత్తబట్ట లేసుకొని
చినిగిన పుస్తకాలు తీసుకొని కాలేజీ
వెళ్తున్నాం స్టయిల్‌గా !



# స్వర్గానికి నిచ్చెన


క్రమం తప్పకుండా క్లబ్బు కెళ్ళడం
మానిన స్నేహితులు
నన్ను మందలిస్తే నాలో నేనే
నవ్వుకున్నాను
నేను స్వర్గానికి నిచ్చెన
వేసుకుంటుంటే
పాపం చూడలేక పోతున్నారేమోనని!



## చివరి ప్రయాణం

జీవితం పొడుగునా
నా కష్టాలు కన్నీళ్ళు ఎవరు భరిస్తారు
నా ప్రాణం కూడా వెళ్ళిపోయింది
చివరికి

నా కష్టాలు చూడలేక



## లోకం పోకడ

దానం చేస్తే గొప్ప కోసమంటారు
చేయకపోతే పిసినారంటారు
ముందు నుయ్యి వెనుక గొయ్యి
యీ లోకుల నోళ్లు-వెయ్యి!



# ఎంత కఠినుడవు

కట్టుకున్న భార్య మృత్యువు కళ్ళారా
చూశాను
కన్న బిడ్డల కష్టాలు చూడలేకున్నాను
స్వామీ నీవెంత కఠినుడవు?
కనీసం చావైనా సమయం మీద
ఇవ్వరాదా!




## నిజాలు - నినాదాలు

నేటి మేటి మీటింగుల్లో
నిజాలు తక్కువ నినాదాలు ఎక్కువ
యీనాటి గానసభల్లో
గానం తక్కువ బజానా ఎక్కువ




## ఖరీదైన బాబూ



కారులో ప్రయాణం చేసే ఖరీదైన బాబూ
ప్రమాద భరిత మీ జీవిత పయనం
రేసు కారులా దూసుకుపోకు
ప్రమాదాలు చేసి ప్రజల ప్రాణాలు తీయకు!


# సమయం - సందర్భం

సందర్భం కానప్పుడు మాట్లాడకూడదు
సమయం కానప్పుడు పోట్లాడకూడదు
ఇంట్లో మొరిగే కుక్కకున్న విలువ
జబారులో అరిచే కుక్క కెక్కడిది?



## స్వంత తెలివి

వయస్సు పై బడినవారు కొందరు
చెప్పిన మాటలు విని చెడిపోతున్నారు
పిన్న వయస్సు వారు కొందరు
స్వంత తెలివి నుపయోగించి
బాగుపడుతున్నారు




# ఓడిపోయినవాడు

జీవితంలో ఒకసారి ఓడిపోయినవాడు
అన్నీ పోగొట్టుకున్న వాడుకాడు
తనలో ఉత్సాహం కోల్పోయినవాడే
సర్వం పోగొట్టుకున్నవాని కింది లెక్క



# తాను మెచ్చింది

అనుకోకుండా అందలం ఎక్కితే
ఊహించని రీతిలో సిరివరిస్తే
తాను మెచ్చింది రంభ అంటాడు
తాను మునిగింది గంగ అనుకుంటాడు




## మిటో వింత ?

నిషి పుట్టి కష్టాల పాలవుతున్నాడు

చ్చి ఆ కష్టాలకు దూరమవుతున్నాడు

యినా పుట్టినపుడు సంతోషిస్తున్నాం

చ్చినపుడు - ఏడుస్తున్నాం



## కష్ట - సుఖాలు

నడుస్తున్నా నీ చిత్ర విచిత్ర మనుషుల
కీకారణ్యంలో
కష్టనష్టాల కెరటాల తాకిడిని
తట్టుకుంటూ
ఈ కాస్త కష్టసుఖాలను చవిచూడని
జీవితం
పంచదారలేని పాయసంలా
వుంటుందేమో !




## భక్తుడు

అర్భకుడైన బిడ్డకు తల్లి సమస్తం
సమకూర్చినట్లే
కష్టపడి కార్యములు సాధించు
కర్మయోగి కంటే
భారమంతా భగవంతునిపై వదిలేసిన
భక్తునికి
అన్నీ అనుగ్రహిస్తాడట ఆ దేవుడు !




# యజ్ఞం

యజ్ఞం వలన వృష్టి కలుగును
వృష్టి వలన అన్నం కలుగును
అన్నం వలన పుష్టి కలుగును
అందుకే యజ్ఞం చేయవలెను



## కాలం

కాలం విలువ తెలిసినా
తెలియకపోయినా
కాలంతోపాటు పరుగెత్తుతూనే
వున్నాం
జీవితంలో ఏమీ సాధించకపోయినా
బ్రతుకు జీవుడా అని కాలం
గడిపేస్తున్నాం




## ఆనంద ఘడియ

అందమైన వస్తువును చూసినపుడు
కమ్మని సంగీతం విన్నపుడు
ఆత్మీయులను అనుకోకుండా
కలసినపుడు
డెందం ఆనంద డోలికలలో
తేలిపోవునపుడు




# మండేగుండె

మధుశాలలో కూర్చుని మధుపానం
చేయడం లేదు
కష్టాలు తలుచుకొని కన్నీళ్ళు త్రాగు
తున్నాను
మధుపాత్ర ఖాళీచేసి మాంస భక్షణ
చేయడం లేదు
మనోవ్యథతో మండేగుండెను వేపుకు
తింటున్నాను




# తెలియదు పాపం

హంతకుడు రక్తసిక్తమైన తన
హస్తాలను ఎంత శుభ్రంగా కడిగినా
పాపం అతనికి తెలియదు
ఆ రక్తం మాట్లాడుతుందని !




# జీవిత రహదారిలో

నీ వొకనాడు నా కింత అన్యాయం
చేస్తావని
కలలో కూడా అనుకోలేదు
ఏకాకిని చేసి నన్నిలా జీవిత
రహదారిలో
అకస్మాత్తుగా వెళ్ళిపోతావనుకోలేదు




# మిగిలేది అంతే

నీ ఆస్తి నీ కొడుకులు కొట్టేసిరి
నీ డబ్బు నీ కూతుళ్ళు కాజేసిరి
నీ బంధుమిత్రులు నిన్ను మరిచిరి
నీకు మిగిలింది నీ మంచి-చెడు అంతే!




# మూన్నాళ్ళ ముచ్చట

మూన్నాళ్ళ ముచ్చట ఈ జీవితం
మహామహులనే మరిపించిన
యీలోకంలో
ఎందుకింత మిడిసిపడటం?




## ఏదీ ఆగదు

ఎవరెన్ని అవరోధాలు కల్పించినా
ఏది ఆగదు
జరుగవలసిన దేదైనా ఆ పైవాడి
ఆజ్ఞలేనిదే జరగదు




## కాలం

నీ వయసు తెచ్చిన యౌవనం
కష్టపడి సంపాదించిన ధనం
నీ చుట్టూ వున్న మందీమార్బలం
అన్నింటినీ హరించేస్తుంది కాలం




# శవం నవ్వింది

వెనకాల వెక్కి వెక్కి ఏడుస్తూ
నడుస్తున్న
బంధుమిత్రులను చూసి ఓ శవం
నవ్విందట
రేపో మాపో తన దారిలోనే
రావల్సిన యీ పిచ్చివాళ్ళంతా
తాముమాత్రం శాశ్వతం
అనుకుంటున్నారెమో పాపం!



## పాపాలఫలం

ఏడ్చేవానికి చేసిన సహాయ ఫలం
నవ్వుతూ అనుభవించు
నవ్వుతూ చేసిన పాప ఫలితం
ఏడుస్తూ అనుభవించు




## ఏం మనిషి?

మనిషిలోని మంచితనాన్ని గుర్తించి
అప్పుడప్పుడు అభినందించాలి కానీ
ఎప్పుడు చూసినా ఎదుటివాడి
చెడు గురించి
ఏకరువు పెట్టే మనిషి ఓ మనిషా?



# తస్సాదీయ

ఈ డబ్బుతో మహా కష్టం
సంపాదించడం కష్టం - ఖర్చు
పెట్టడం కష్టం
దాచుకోవడం అంతకంటే కష్టం
తస్సాదీయ ఇది వుంటే కష్టం
లేకపోతే కష్టం



# చిత్రసీమ

చిత్రసీమలో చిత్రాలసంఖ్య పెరిగింది
కళాత్మక విలువ తగ్గింది
చిత్రం పొడుగునా రెండుగంటలు
సగం గుద్దులాట - సగం ముద్దులాట!



# సమస్యలు తెచ్చు

మధువు మైకమునిచ్చు
మగువ సౌఖ్యమునిచ్చు
యీ రెంటికీ ఖర్చు హెచ్చు
తుదకు సమస్యలు తెచ్చు




## ఎంత ప్రేమో!

నా స్నేహితులకు నా మీద
ఎంత ప్రేమో పాపం !
బాగా త్రాగించి నన్ను
బజారులో నిలబెట్టారు




## సత్ సాంగత్యం

సత్కార్యం చేయుడానికి
సత్సంకల్పం అవసరం
సత్సంకల్పం కలగడానికి
సత్సాంగత్యం అవసరం




## ఎవరిని నమ్మాలి!

నేనెవరి నమ్మాలి
ఎవరి వెంట వెళ్ళాలి
ఇస్త్రీ దుస్తులు వేసుకున్న
ప్రతివాడూ
మార్గదర్శకుణ్ణే అంటున్నాడు!



# జీవితం

జీవితం ఒక "చీట్ల పేకాట" లాంటిది
చీట్లు మంచివి వచ్చినా ఆట రాకపోతే
ఓడిపోతాం
ఆట వచ్చినా చీట్లు మంచివి రాకపోతే
ఓడిపోతాం
ఆట వచ్చినవాడికి చీట్లు కలిసి
రావడమే "అదృష్టం"




# బాధ

పిల్లలు పుట్టకపోతే బాధ
పుట్టి చనిపోతే మరింత బాధ
పుట్టినవాడు సన్నాసైతే
చెప్పుకోలేనంత బాధ



# కర్మఫలం

బంగారు లేడి వెంట పడి భార్యను
కోల్పోయాడు రాముడు
దుర్యోధనునితో జూదమాడి ద్రౌపదిని
ఓడినాడు ధర్మజుడు
బంగారు లేడి వుండదనీ – భార్యను
పణంగా పెట్టకూడదనీ
ఆ మహానుభావులకు తెలియకనా
వారి ఖర్మ కాకపోతే




# జీవిత సత్యాలు

ఎంత సంపాదించినా ఒకనాడది
వదలి వెళ్లాల్సిందే
ఎంతకాలం కలిసివున్నా చివరకు
విడిపోవాల్సిందే
ఎంత కాలం జీవించినా ఒకనాడు
మృత్యు వాత పడాల్సిందే
నీవెంత పైకెదిగినా యీ జీవిత
సత్యాలను అనుభవించాల్సిందే



## మహాత్ముడు

సంతోషంలో నవ్వవు
కష్టంలో కన్నీరు పెట్టవు
నీవు మామూలు మనిషివి కావు
మహాత్ముడివేమో తెలియదు



# చావు - పుట్టుకలు

ఒక శ్వాస పోవడం

ఒక శ్వాస రావడం

చావు - పుట్టుకల

రహస్యమంతా ఇంతే




# ఆవగింజంత అదృష్టం

బ్రతుకంతా బండచాకిరి చేసినా
తిండి దొరకనివాణ్ణి
కష్టం చేయకుండానే ఎన్నో
అనుభవించేవాణ్ణి
అర్హతలేకుండానే అందలం
ఎక్కేవారిని చూస్తుంటే
మేరుపర్వతమంత మేధాశక్తికన్నా
ఆవగింజంత అదృష్టం మిన్న అనిపిస్తుంది !



# జోడు విలువ

బావి ఎండిపోయిన తర్వాత
తెలుస్తుంది నీళ్ల విలువ
తోడు బోయిన తర్వాత
తెలుస్తుంది జోడు విలువ




## తెలుసుకో

ఈ డబ్బు ఈ ఆస్తి నీది కాదు
గుమస్తా మంచితనం చూసిన
యజమాని
తన ఖజానా తాళాలు గుమాస్తా
కిచ్చినట్లే
నీ పూర్వజన్మ సుకృతం వలన
నీకు దైవం కట్ట పెట్టిన పట్టం ఇది !



## ఫలత్యాగం

తప్పు చేయని మనిషి లేడు
దోషరహితమైన కార్యం లేదు
అందుకే కర్మసన్యాసం కాదు
కర్మఫల త్యాగం చేయమన్నాడు
కృష్ణుడు !



## మోక్షం అంటే ఏమిటి?

మోక్షం అనేది స్వర్గంలో లేదు
ప్రాపంచిక విషయాలపై మోజు తగ్గి
నీకు దుఃఖ రాహిత్యం కలిగితే
నీవు జన్మరాహిత్యం సాధించినట్లే



## ఆత్మ జ్యోతి

నవ రంధ్రముల దేహంలో
ఒక జ్యోతి ప్రకాశిస్తున్నది
ఆ ఆత్మ జ్యోతిని దర్శించు
ఆత్మసాక్షాత్కారం సంపాదించు

